1St Happy Work Anniversary. Year

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health Best for Readers THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 21 Februry 2025 PAGES : 8 PRICE : 5/-



ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా..

## ప్రమాణం

- రేఖా గుప్తాతో ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా
- ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా హిందీలో ప్రమాణం చేసిన రేఖ గుప్తా..
- ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరు

# ఇష్టానుసారం చేస్తానంటే కుదరదు



- జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు
- మీడియాతో సీఎం చంద్రబాబు
- జగన్ కు చంద్రబాబు కౌంటర్
- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లడంపై చంద్రబాబు మండిపాటు
- అక్రమాలు చేసేందుకు పోలీసుల రక్షణ ఇవ్వాలంటే ఎలాగని ప్రశ్న

**ఢిల్లీ,**

వైసీపీ అధినేత జగన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటనకు వెళ్లడంపై సీఎం మండిపడ్డారు. ఈసీ ఆదేశాలను ఉల్లంఘించి ఇష్టానుసారం చేస్తానంటే కుదరదని చెప్పారు. అక్రమాలు చేస్తా... పోలీసుల రక్షణ ఇవ్వాలంటే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యయుతంగా ప్రవర్తించాలని అన్నారు. రౌడీయిజం చేయడం సరికాదని అన్నారు. ఈ ఏడాది ఎప్పుడూ లేనంతగా మిర్చి రేట్లు పడిపోయాయని చంద్రబాబు చెప్పారు. విదేశాల్లో - మిగతా3లో



## ప్రతి జిల్లా కేంద్రాల్లో ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ

విశాఖ ఫార్మాసిటీలో సి.ఎస్.ఆర్. నిధులతో మొబైల్ ఐ.సి. యూనిట్

రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్

**అమరావతి**

కార్మికులకు ఉచితంగా ఉత్తమ వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతోనే ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే అటు వంటి లక్ష్యానికి విఘాతం కల్పించే విధంగా ప్రవర్తించే వైద్యులు, సిబ్బందిని ఏమాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. రాజమండ్రి ఇ.ఎస్.ఐ. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని స్వయంగా గమనించిన తదుపరే ఐదుగురు వైద్యులను, నలుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గురువారం - మిగతా3లో



లోక్‌పాల్ జారీ చేసిన

## ఉత్తర్వులపై స్టే

- లోక్‌పాల్ ఆదేశాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై ఆందోళన కలిగించే అంశం
- లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు
- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు..!



వెలిగొండ పనులు పూర్తికాకనే

# జాతికి అంకితం చేశారు

- ప్రాజక్టు పూర్తికి మరో రూ.4 వేల కోట్లు కావాలి
- అదనంగా 2 ఏళ్ల సమయం
- జగన్ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తిన జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

**అమరావతి**

వెలిగొండ ప్రాజక్టు పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని, ఆ ప్రాజక్టు పూర్తి కావాలంటే దాదాపు రూ.4 వేల కోట్ల నిధులతో పాటు 2 ఏళ్ల సమయం పడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 4.50 లక్షల ఎకరాలకు సాగు నీరు, 25 లక్షల మందికి త్రాగు నీరు అందజేసే వెలిగొండ ప్రాజక్టు ప్రధాన పనులు ఏవీ పూర్తి చేయకుండా రైతులను గృహనిర్బంద చేసి పటిష్టమైన బందోబస్తు మద్య ఆ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. శ్రీ శైలం వద్ద నున్న హెడ్ రెగ్యులేటరీ, రిటైనింగ్ వాల్ పనులు, మొదటి, రెండవ సొరంగం పనులను, - మిగతా3లో

# ఏపీలో హాట్ పాలిటిక్స్

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలాగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు.




**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలాగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు. మంగళవారం జైల్లో వంశీని పరామర్శించారు. బుధవారం గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లారు. అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సంతోషంగా లేరని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం జరగడం లేదని విమర్శించారు. - మిగతా3లో



రైతులకు ఇచ్చిన

## హామీలు ఏవి

- యూపీ బడ్జెట్‌పై అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు
- ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం
- యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదు

# ఒకటో తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు



- 1535 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- పరీక్షా కేంద్రాల్లో అవసరమైన కనీస సౌకర్యాలు కల్పనకు ఏర్పాట్లు
- ఫిర్యాదులు స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్ నంబరు:1800 425 1531
- ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ విజయానంద్

# ఇష్టానుసారం చేస్తానంటే కుదరదు

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రేట్లు తగ్గాయని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మిర్చి ఎగుమతులు ఎందుకు తగ్గాయో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాగు ఖర్చులను రియలిస్టిక్ గా వేసి ధరలు నిర్ణయించాలని అన్నారు. దీనిపై కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో చర్చించామని తెలిపారు. ధరల స్థిరీకరణకు ఏం చేయాలో ఆలోచిస్తామని చెప్పారు. కేంద్ర వాణిజ్యశాఖతో మరిన్ని సంప్రదింపులు జరుగుతాయని తెలిపారు.
గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది అనూహ్యంగా మిర్చి ధరలు పడిపోయాయని ముఖ్యమంత్రి చంద్రబాబు
అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది విదేశాల్లో డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రైతులు చాలా నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. మిర్చి ఎగుమతులు ఎందుకు తగ్గాయో ఆలోచించాల్సిన అవసరముంది. మిర్చి రైతులను ఆదుకోవాలి, వారికి మేలు చేయాల్సిన అవసరం ఉంది. రైతులను ఏ విధంగా ఆదుకోవాలో కేంద్రమంత్రి దృష్టికి తెచ్చాం. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. అది కూడా ఐసీఏఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం ఏపీలోని కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తీసుకోకుండా.. ధర నిర్ణయించే పరిస్థితికొ చ్చారు. సాగు ఖర్చులను రియలిస్టిక్‌గా లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత.. దీనిపై స్పష్టత ఇస్తామని చెప్పారు. ధరల స్థిరీకరణ కోసం ఏం చేయాలో ఆలోచిస్తాం" అని చంద్రబాబు తెలిపారు. జగన్ కోడ్ ఉల్లంఘించారు.. పోలవరం ప్రాజెక్టు గురించి కేంద్రం మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027లోపు

**ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.**

రాష్ట్రంలో జల్‌జీవన్
మిషన్ అమలు గురించి కూడా
చర్చించాం. వైకాపా ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని సరిగా వినియోగించుకోలేదు.



ఇంటింటికీ నల్లా ద్వారా నీరు ఇచ్చే పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. మేం కొత్తగా
డీపీఆర్ రూపొందించి
జల్‌జీవన్ మిషన్ నిధులు
వినియోగించుకుంటాం. 93
కేంద్ర ప్రాయోజిత పథకాలను
పూర్తిగా వినియోగించు కుంటాం. గత ప్రభుత్వం చేతకానితనం వల్ల కేంద్ర పథకాల నిధులు వాడుకోలేదు.
ఎమ్మెల్సీ
ఎన్నికల కోడ్ ఉల్లంఘించి జగన్.. గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. కోడ్ అమల్లో ఉంది.. రావొద్దని పోలీసులు చెప్పినా వినలేదు. ఈసీ నిబంధనలు పాటించకుండా మరో వైపు భద్రత కల్పించాలని
కోరడం కరెక్ట్‌కాదు. ప్రజా
సమస్యలపై స్పందించేందుకు
వివిధ వేదికలు ఉన్నాయి
అని సీఎం చంద్రబాబు అన్నారు.
కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో పోలవరం ప్రాజెక్టు గురించి చర్చించామని చంద్రబాబు వెల్లడించారు. 2027లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

గత ప్రభుత్వ చేతకానితనం వల్ల కేంద్ర నిధులను వాడుకోలేకపోయామని విమర్శించారు. అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

# ఏపీలో హాట్ పాలిటిక్స్...

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ధ్వజమెత్తారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో రైతులకోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ కనపడకుండా పోయాయి. గ్రామాల్లో ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మా ప్రభుత్వ హయాంలో ఇతర పంట కొనుగోళ్లకు రూ.7,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి రైతునూ ఆదుకున్నాం. నేడు కల్తీ విత్తనాలు, ఎరువులు బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి.?
జూతిఇ.బిలితిబిబివతీ.ఇనీఎ/ని99బిజీటూబ0ఈకొత్తప్రభుత్వం వచ్చన తర్వాత పెట్టుబడి సాయం రావడం లేదని, సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయారని జగన్ మండిపడ్డారు. కల్తీ విత్తనాలు సరఫరా ప్రభుత్వమే చేస్తోందని ఆరోపించారు. మిర్చి రైతుల కష్టాలు చంద్రబాబుకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు అండగా వైసీపీ పోరుబాట పడుతుందన్నారు జగన్.
టూర్ తర్వాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన జగన్ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో మొన్నటి వరకు ధాన్యం రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడు మిర్చి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు వచ్చినప్పటి నుంచి రైతులను పట్టి పీడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో క్వింటా ధర రూ.21-27 వేలు పలికిందని ఇప్పుడు రూ.8-11వేలకు పడిపోయిందన్నారు. ఈ ఏడాది తెగుళ్ల కారణంగా మిర్చి పంట దిగుబడి పడిపోయిందని ఎకరాకు పది క్వింటాళ్లకు మించి రాలేదన్నారు. కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ముఖ్యంగా కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లా రైతులు మరిన్ని ఇబ్బందు పడతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. దీనిపై రివ్యూ కూడా చేయలేదన్నారు. రైతులకు సాయం చేయకపోగా తాము తీసుకొచ్చిన విప్లవాత్మక పథకాలు కూడా మూల పడేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం ఘాటుగా రియాక్ట్ అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు కనీసం అడుగు బయట పెట్టని వ్యక్తి ఇప్పుడు ఏదో రాజకీయం చేయడానికి బయటకు వస్తున్నారని అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ చేసిన కామెంట్స్ చూస్తుంటే మానసికస్థితి సరిగా లేదని అర్థమవుతుందని ధ్వజమెత్తారు. జగన్ చెప్పే అబద్దాలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌కు పని లేకపోవడంతోనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయం కోసం జగన్ చేసిందేంటని ప్రశ్నించారు. దీనికి తోడు భారీగా బకాయిలు పెట్టి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఇద్దరీ ప్రజల పట్ల చిత్త శుద్ధి లేదని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్నికల హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవడం తెలియడం లేదని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా జగన్‌కు లేదని మండిపడ్డారు.

# ఎట్టకేలకు ప్రభల తీర్థానికి గుర్తింపు

**కాకినాడ :** నాలుగు శతాబ్ధాల నాటి ఉత్సవమది. ఎన్నో తరాల నుంచి సంప్రదాయంగా కొనసాగిస్తోన్న మహోత్సవం. నేటికీ ఏ మాత్రం తగ్గని భక్తిపారవశ్యం. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని ఏటా జరిగే తీర్థమహోత్సవం. అదే జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే ఈ ప్రభల తీర్థమహోత్సవం ఎంతో ప్రత్యేకం. పచ్చని తీవాచీ పరిచినట్లుగా ఉండే కోనసీమ నేలపై జరిగే ఈ వేడుక చూసేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులు తరలి వస్తారు. అద్భుత ఘట్టం కోసం ఎదురు చూస్తు ఉంటారు. ఇప్పుడు ఈ ఉత్సవం రాష్ట్ర పండుగగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్మన్ పి.తేజస్వి ఈ మధ్య సమావేశమయ్యారు. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించాలని ఓ నివేదిక అందించారు. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చినట్టు ఆమె తెలిపారు. దీనిపై కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అంబాజీపేట మండల పరిధిలోకి వచ్చే జగ్గన్నతోట కేవలం ఖాళీ కొబ్బరి తోట మాత్రమే. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని కనుమ రోజున జరిగే ఈ వేడుకకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. ఏకాశ రుద్రులుగా పిలిచే ప్రభలు అక్కడికి తరలిరాగా వారిని సమావేశపరిచి తిరిగి వెళ్లిపోవడమే ఈ తీర్థమహోత్సవంలోని ప్రధాన ఘట్టం. కేవలం తీర్థమహోత్సవం రోజునే అక్కడ ఇసుక వేస్తే రాలనంత మంది భక్తులు తరలి వస్తారు. ఇది నాలుగు శతాబ్ధాలుగా జరుగుతుండగా ఇక్కడికి తీసుకువచ్చే ప్రభలను భుజాలపై మోసుకురావడం, పంటచేలు, కౌశిక కాలువలను దాటించుకుంటూ రావడం మరో ప్రత్యేకం.. మకర సంక్రమణ ఉత్తరాయణ మహా పుణ్యకాలంలో కనుమ నాడు కోనసీమలోని మొసలిపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే ఏకాదశ రుద్రుల సమాగమం ప్రాచీనమైనది. ప్రాచీన



కాలంలో మొట్టమొదటిగా ఈ తోటలోనే ఈ పదకొండు గ్రామాల రుద్రులు సమావేశమయ్యారని ప్రతీతి. ఈ తోటలో ఏ విధమైన గుడి గానీ, గోపురం గానీ ఉండదు. ఇది పూర్తిగా కొబ్బరితోట. ఈ ఏకాదశరుద్రులు సంవత్సరానికి ఒకసారి ఇక్కడ సమావేశం అవ్వడంతో ఈ తోట విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఏకాదశరుద్రుల కొలువు. హిందూధర్మశాస్త్రాల ప్రకారం.. ఏకాదశరుద్రులు ఒక్కచోటకొలువు తీరేది ప్రపంచం మొత్తం మీదా ఒక్కచోటే అదీ వేదసీమ అయినటువంటి కోనసీమలోనే అంటారు. లోక కల్యాణార్థం ఈ పదకొండు గ్రామాల శివుళ్లు జగ్గన్నతోటలో సమావేశమై లోక విషయాలు చర్చిస్తారని ప్రతీతి. సుమారు 425 సంవత్సరాల క్రితం నుంచి ఈ సంప్రదాయం ఉందనీ తీవ్రమైన పరిస్థితులు వచ్చిన 17వ శతాబ్ధంలో ఈ 11 గ్రామాల రుద్రులు ఈ తోటలోనే సమావేశమై లోక రక్షణ చేపట్టారని అంటారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతీ ఏటా కనుమ రోజు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఈ రుద్రులను ఒక్కచోట చేర్చుతారు ఈ గ్రామస్తులు. సంస్థానదీశులైన శ్రీ రా జా వ త్స వా ం ు ు జగన్నాధమహారాజుకు చెందిన ఈ తోట జగ్గన్నతోట అనే
ే ప ం ే ం త ో
స్థిరపడింది.జగ్గన్నతోట ప్రభల తీర్థానికి అరుదైన గుర్తింపు లభించింది. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'ఉత్సవ్' విభాగంలో ఈవెంట్ అండ్ ఫెస్టివల్స్ జాబితాలో స్థానం దక్కింది. గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ ఏకాదశ రుద్రప్రభల తీర్థం విశిష్టతపై ప్రధాని నరేంద్ర మోదీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ శెఖావత్‌కు లేఖ రాయగా, కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఈ గుర్తింపునిచ్చింది. 2023 జనవరి 26న గణతంత్ర వేడుకల్లోనూ ఏకాదశ రుద్రప్రభల నమూనాను ఏపీ తరపున శకటంగా ప్రదర్శించారు.

## ఒకటో తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు

**అమరావతి :** ఇంటర్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. పరీక్ష ఏర్పాట్లపై గురువారం ఆయన కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించారు. మార్చి 1నుండి 19 వరకూ ప్రథమ సంవత్సర పరీక్షలు,3 నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు రోజూ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకూ జరగనుండగా 26 జిల్లాల్లో 1535 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 10 లక్షల 58వేల 892 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటికి సంబంధించిన ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 3 నుండి 15వ తేదీ వరకూ జరగనుండగా 325 కేంద్రాల్లో ఈపరీక్షలకు మొత్తం 67వేల 952 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈసందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ మార్చి-ఏప్రిల్ నెలలు పరీక్షల మాసాలని కావున ఆయా పరీక్షలు సజావుగా సాగేందుకు తగిన విస్తృత ఏర్పాట్లు చేయాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు. ఈపరీక్షలకు సంబంధించి 1535 కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 68 కేంద్రాలను సెన్సిటివ్,36 కేంద్రాలు వల్నరబుల్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని అక్కడ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు,ప్రథమ చికిత్స ఏర్పాట్లు, విద్యుత్, బెంచ్ లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో పేపరు లీకేజి వంటి వదంతలు తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిధిలో పరీక్షల సమయంలో జిరాక్సు కేంద్రాలు,నెట్ కేంద్రాలు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ మరియు ఎపి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ తగిన బస్సులను నడపాలని చెప్పారు.పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబరు 1800 425 1531 కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా జిల్లా కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కలక్టర్లకు సూచించారు. వయోజన విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తూ పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానికి వస్తువులేవీ అనుతించ కూడదని స్పష్టం చేశారు.తగిన తాగునీరు అందుబాటులో ఉంచడం తోపాటు తగిన వెలుతురు ఉండాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు.అన్ని పరీక్షా కేంద్రాలను సిసిటివి కవరేజ్ తో అనుసంధానించి చీఫ్ సూపరింటిండెంట్ ఆ సిసి కమెరాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు.అంతేగాక ప్రథమ చికిత్స సౌకర్యాన్ని అందుబాటులో ఉంచడం తోపాటు అత్యవసర సమయాల్లో చికిత్సకై 108 అంబులెన్సును కూడా అందుబాటులో ఉంచేలా చూడాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ సేఫ్ కస్టడీ ఉంచి ఆయా పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్ళాలని పరీక్ష అనంతరం జవాబు పత్రాలను సీల్ చేసి చీఫ్ సూపరింటిండెంట్,డిపార్టుమెంటల్ అధికారి ఆయా జవాబు పత్రాల బండిళ్ళను స్పీడు పోస్టు ద్వారా పంపాలని చెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, వర్చువల్ గా జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, సిపిలు,డిఇఓలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లా కేంద్రాల్లో ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ

-మొదటిపేజీ తరువాయి

పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ఇ.ఎస్.ఐ. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణి వల్ల ఆ ఆసుపత్రిలో ఓ.పి. గరిష్టంగా 50 కూడా లేదని, అయితే వీరిని సస్పెండ్ చేసిన తదుపరి ఓ.పి. 170 కి పెరిగిందనే విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి వైద్యులు విధుల ప్లట ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఆ ఆసుపత్రిలో చాలా మంచి వైద్య సేవలు అందజేయడం జరుగుచున్నదని, అక్కడ ఓ.పి. దాదాపు 350 దాకా ఉందన్నారు. గత ప్రభుత్వం ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని, కాకినాడ ఇ.ఎస్.ఇ. ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిందన్నారు. రాష్ట్రంలోని కార్మికుల భద్రతకు, సంక్షేమానికి, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని, ప్రస్తుతం ఉన్న 78 డిస్పెన్సరీలకు అదనంగా మరో 18 డిస్పెన్సరీలను తమ ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ పెట్టే యోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఏడాది కాలంలో ఐ.పి. హోల్డర్లను 30 లక్షలకు పెంచాలనేది తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన కేవలం తొమ్మిది మాసాల కాలవ్యవధిలోనే అమరావతిలో 500 పడకల ఇ.ఎస్.ఐ. సెకండరీ కేర్ ఆసుపత్రితో పాటు ఇ.ఎస్.ఐ. మెడికల్ కళాశాలను మరియు 150 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ఇ.ఎస్.ఐ.సి. డైరెక్టర్ జనరల్ కు పంపడం జరిగిందన్నారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకల సామర్థ్యానికి పెంచే చర్యలు చేపట్టామన్నారు. తద్వారా 97 రెగ్యులర్ పోస్టులు, 94 అవుట్సోర్సింగ్ పోస్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విశాఖ ఫార్మాసిటీలో సి.ఎస్.ఆర్. నిధులతో మొబైల్ ఐ.సి. యూనిట్ ఏర్పాటు చేయడం చేస్తామన్నారు. ఇ.ఎస్.ఐ. సంచాలకులు ఆంజనేయులు సమావేశంలో పాల్గొన్నారు.

## వెలిగొండ పనులు పూర్తికాకనే జాతికి అంకితం చేశారు

-మొదటిపేజీ తరువాయి

ఫీడర్ కెనాల్ పనులను మరియు నిర్వాసితుల కాలనీల నిర్మాణ పనులను ఏ మాత్రం పూర్తి చేయకుండా వెలిగొండ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. సొరంగం-1 లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మేర రోడ్డును మరియు సొరంగం-2 లో 2.00 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగించాల్సి ఉందని, అందుకు దాదాపు తొమ్మిది మాసాలు పడుతుందన్నారు. సొరంగం -2 లో ఇంకా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ చేయాల్సిన పనులు ఉన్నాయని అందుకు దాదాపు ఎనిమిది మాసాలు పడుతుందన్నారు. అదే విధంగా సొరంగం-2 లో 6.8 కి.మి.మేర లైనింగ్ పనులు ఉన్నాయని, భారీ టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా ఉందని, దాన్ని తొలగించేందుకు చాలా సమయం పడుతుందన్నారు. 21.8 కి.మి. మేర ఫీడర్ కెనాల్ పనులను కూడా నిర్వహించా ల్సి ఉందన్నారు. ఇన్ని పనులు పెండింగ్ లో ఉంటే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రతి పక్షపార్టీ నాయకులు మాట్లాడం వింతగా ఉందన్నారు. 1996 సంవత్సరంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టుకు భూమి పూజచేసి, 2014 లో రూ.1,373 కోట్లను కేటాయింది అందులో 96 శాతం నిధులు అంటే రూ.1,319 కోట్లను వెచ్చించి 30 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో బడ్జెట్ రూ.3,518 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపించినప్పటికీ అందులో కేవలం 18 శాతం నిధులు అంటే రూ.647 కోట్లను మాత్రమే ఖర్చు చేశారని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## అప్ డేట్ కానీ సర్వర్లు.. అవస్థల్లో జనాలు

**విజయవాడ :** వాట్సాప్‌లో ప్రభుత్వ సేవలన్నీ అందిస్తున్నామని చెప్పుకునే ఏపీలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సర్వర్లు మొరాయిస్తుండటంతో జనానికి చుక్కలు కనిపిస్తున్నాయి.బుధవారం గంటల పాటు సర్వర్లు నిలిచిపోవడంతో రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి.దీంతో క్రయ, విక్రయాల కోసం వచ్చిన వారికి చుక్కలు కనిపించాయి. ఆంధ్రప్రదేశ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సేవలు జనానికి చుక్కలు చూపిస్తున్నాయి. ఎప్పుడు అందుబాటులో ఉంటాయో, ఎప్పుడు మొరాయిస్తాయో తెలియని పరిస్థితిలో ఆ శాఖ నడుస్తోంది. బుధవారం ఉదయం సరిగ్గా రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యే సమయానికి సర్వర్లు ఆగిపోయాయి. దీంతో క్రయ, విక్రయాలు, ఇతర రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చిన వారికి ఇబ్బందులు తప్పలేదు. ఐదు పది నిమిషాల్లో సర్వర్లు అందుబాటులోకి వస్తాయని

# ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేలా దృష్టి పెట్టాలి





కాపాడుకోగలుగుతామని కలెక్టర్ చెప్పారు. ఆర్గానిక్ సేద్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ఈ ఉత్పత్తులకు అవసరమైన మార్కెటింగ్ కూడా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలపై అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలలో ప్రకృతి సేద్యం కూడా ఒక చర్చనీయ అంశంగా చేర్చాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ స్థలంలో పెరటి సాగు చేసుకోవడంపైనా అవగాహన కల్పించాలన్నారు. రైతులకు శాస్త్రవేత్తల ద్వారా సలహాలు ఇప్పించాలని, అదేవిధంగా సాగులో పాటించాల్సిన మెలకువలను మొబైల్ యాప్స్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. కాగా, ఈ దిశగా తీసుకుంటున్న చర్యలను, జిల్లా వనరుల కేంద్రం (డీఆర్సీ) ద్వారా అందిస్తున్న సేవలను ప్రకృతి సేద్యం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి వివరించారు. ఆర్గానిక్ సాగును, ఈ దిశగా తమ ఉత్పత్తులకు లభిస్తున్న ఆదరణ – అనుభవాలను, సాగు చేస్తున్న దేశవాళీ రకాలను పలువురు రైతులు కూడా ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, డిఆర్డీఏ పి డి నారాయణ, ఆయా శాఖల డిపిఎంలు, ఏఓలు, హెచ్వోలు, ఏపిఎంలు పాల్గొన్నారు. ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించేలా రూపొందించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

## ఛీ...ఛీ... ఇదేం రాజకీయం

పంచాయతీ పాలనలో ఒక్క సమావేశంలోనే వార్డు సభ్యులు సంతకాలు చేశారని, ఆ తర్వాత ఎవరూ ఏ సమావేశంలోనూ చేయలేదన్నారు. కానీ వైసీపీ నాయకులు, షాడో సర్పంచ్ వార్డు సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేశారని ఆయన ఆరోపించారు. వైసీపీ కన్వీనర్ బొర్రారెడ్డి పీసీపల్లి పంచాయతీలో అవినీతి జరగలేదని చెబుతున్న క్రమంలో ఆయనకు వత్తాసుగా రత్తయ్య చర్యలను టీడీపీ నేతలు అసహ్యించుకున్నారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఉగ్ర ఓటమి కోసం తీవ్రంగా



ప్రయత్నించిన వైసీపీ నాయకులకు మద్దతుగా నిలిచిన రత్తయ్య వ్యవహారం పై పీసీపల్లిలో జోరుగా చర్చ సాగుతోంది. పీసీపల్లి సచివాలయంలో మంగళవారం జరిగిన సంఘటన చూసి పీసీపల్లిలో ఎవరు ఏ పార్టీనో అర్థం కావడం లేదని తెలుగుతమ్ముళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాడో సర్పంచ్ అవినీతి సొమ్ములో వాటాలు పంచడం వల్లనే టీడీపీ నాయకులు వైసీపీ వారికి మద్ధతు తెలుపుతున్నారనేది బహిరంగ రహస్యం. అవినీతి వైసీపీ నాయకులకు కొమ్ము కాస్తున్న టీడీపీ నాయకులను పంచాయతీ ప్రజలు ఈసరించుకుంటున్నా ఎవరేం అనుకుంటే మాకేంటి అని నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ నాయకుడి పై టీడీపీ నాయకులే విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీ అధిష్ఠానం అవినీతిపరులతో కుమ్మక్కైన టీడీపీ నాయకుడి పై దృష్టి పెట్టి పార్టీ ప్రజల్లో చులకన కాకుండా చూడాల్సిన బాధ్యత అధిష్టానం పై ఉంది.

## గురువుల పైనే బాలల భవిష్యత్తు, బాధ్యత



ఉందని సూచించారు. పిల్లల సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100, 112 నంబర్లు ప్రతీ క్లాస్ రూమ్‌లో ఉండేలా చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాలలో యాజమాన్యాల స్థాయిలో ఫిర్యా దులు అందిన వెంటనే పరిష్కరించు కోవాలని, పరిష్కారం కానివి, పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి 25 శాతం సీట్లు కేటాయించారా లేదా అనే విషయాన్ని ప్రశ్నించి తగిన వివరాలు అందజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆహార విషయంలో మధ్యాహ్న భోజన పథకం కింద పౌష్టికాహారం ఉండే విధంగా చూడాలని తాగునీరు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో కొట్టివేతలు, దిద్దివేతలు ఉండకుండా సరైన విధంగా రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలో, హాస్టల్స్‌లో ఉండే పిల్లలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట విష కీటకాలు సంచారం ఉన్న ప్రదేశాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా, జంగల్ క్లియరెన్స్ జరిగేలా చూడాలని ఆదేశించారు. రానున్న నెల రోజుల లోపల ఫీజులు వివరాలు తెలిపే విధంగా నోటీస్ బోర్డులు బహిరంగంగా ప్రదర్శించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. 10వ తరగతి మరియు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే పిల్లలకు హాల్ టికెట్లు నిర్ణీత సమయంలో అందజేయాలని ఆదేశించారు. బాలల సంక్షేమ మండలి సభ్యురాలు శ్రీమతి నీలిమ వంశీ లత, ఐసిడిఎస్ పిడి శ్రీమతి హేమ సుజన్, బాలల సంరక్షణ విభాగ అధికారి దినేష్ కుమార్, మండల విద్యాధికారులు, రెసిడెన్షియల్, కస్తూరిబా గాంధీ, బిసి గురుకుల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు నాగరాజుకుంటలో ఉచిత వైద్య శిబిరం

ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కిమ్స్ హాస్పిటల్స్ కంటి వైద్యులు బండి కిరణ్ జ్యోతి, సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ రామాంజనేయులు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పొదిలి మండల పరిసర ప్రాంతాల నుండి ఉచిత అంబులెన్స్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కొనకనమిట్ల, పొదిలి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామసాని రామిరెడ్డి కోరారు.



# వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు నిధులు కేటాయించాలి

### నికర జలాలను కేటాయించాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సిపిఐ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి, నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ పరిష్కారానికి 2025- 26 బడ్జెట్లో రూ. 2 వేల కోట్లు నిధులు కేటాయించాలని, అలాగే ప్రాజెక్టుకు నికరజలాలు కేటాయించాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు సిపిఐ జిల్లా సమితి బృందం గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులలో అత్యంత ప్రధానమైనది పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు అన్నారు. రాష్ట్రంలో అత్యంత వర్షపాతం నమోదు అవుతూ, నిత్యం కరువుతో అల్లాడుతున్న ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజలకు ఈ ప్రాజెక్టు వరప్రదాయిని వంటిదన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు సంబంధించి మొత్తం 36 మండలాలను కరువు బారి నుండి విముక్తి చేసే అవకాశం ఉందన్నారు. అలాగే 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 20 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. 1996లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును శంకుస్థాపన చేశారని, గడిచిన 29 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు 80 శాతం పనులు పూర్తయ్యాయి అన్నారు. ఇంకా రెండవ టెన్నెల్ ఐదు కిలోమీటర్ల మేర లైనింగ్ వర్క్, టెన్నల్ నుండి రిజర్వాయర్ లోనికి నీరు వచ్చే ఫీడర్ కెనాల్ 5 కిలోమీటర్లు లైనింగ్ వరకు అసంపూర్తిగా ఉన్న కెనాల్ వర్క్బ పూర్తి కోసం మొత్తంరూ. 4 వేల కోట్లు అవసరమవుతాయని ఈపాటికి ఇంజనీరింగ్ వర్గాలు తెలిపాయి అన్నారు. ప్రాజెక్టుకు నీరు నింపటానికి, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తక్షణ అవసరం గా 2025- 26 బడ్జెట్లో రూ. 2వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది అన్నారు. 2021 లో శ్రీశైలం రిజర్వాయర్ నీరు మొదటి టెన్నెల్ ద్వారా లీకేజ్ వాటర్ ప్రకాశం జిల్లాను తాకిందన్నారు. ఆనాడు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మొదటి టెన్నెల్ ద్వారా రిజర్వాయర్ కు మీరు నింపాలని డిమాండ్ చేశారని తెలిపారు. అలా చేయాలంటే ముందుగా నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈ డిమాండు బలంగా ప్రజల నుండి ముందుకు వస్తుందని దురాలోచనతో రెండవ ఛానల్ గుత్తేదారు మెగా ఇంజనీరింగ్ కంపెనీ వారితో కుమ్మక్కై రెండొవ టెనెల్ డ్రిల్లింగ్ ద్వారా వస్తున్న వేస్ట్ మట్టిని నీరు డ్రా చేయడానికి నిర్మించిన హెడ్ రెగ్యులేటర్ కు అడ్డంగా కొల్లం వాగులో వేయించారన్నారు. రాష్ట్రంలో పాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా ప్రజానీకానికి నీరు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని, 2024 సంవత్సరం అక్టోబర్ నెలలో ఈ ప్రాజెక్టును 2026 నాటికి పూర్తి చేసి నీరు ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటే ఈ బడ్జెట్లో రూ 2000 కోట్లు, 2026 బడ్జెట్లో మరో రెండు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తేనే పెద్దల హామీ నెరవేరుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రకటిస్తున్న గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధానం ద్వారా సాగర్ హాయ్ కట్టుకు నీరు అందించడం ద్వారా శ్రీశైలం రిజర్వాయర్ లో నీరు నిల్వచేసి, వెనుకబడిన ప్రకాశం జిల్లాకు నికట జలాలు కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకువచ్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్డే హనుమారెడ్డి, కె వీరారెడ్డి, సిపిఐ ఒంగోలు నగర సమితి సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ హైవే పై బైక్‌ను ఢీ కొట్టిన కారు ప్రమాదంలో ద్విచక్ర వాహనాదారుడు మృతి

### పల్టీలు కొట్టుకుంటూ పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 20)

పామూరు మండల పరిధిలోని నుచ్చుపొద గ్రామ సమీపము జాతీయ రహదారి 165 బి స్థానిక పెట్రోల్ బంకు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనలో ఒకరు మృతి చెందారు. పామూరు నుండి కందుకూరు వైపు వెళుతున్న ఫార్చునర్ కారు అలాగే పామూరు వైపు వెళ్తున్న బైకు అదుపుతప్పి ఢీ కొట్టుకోవడంతో బైకుపై వెళుతున్న వ్యక్తి ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందగా, కారు పల్టీలు కొడుతూ పొలంలోకి దూసుకెళ్లింది. మృతుడు లక్ష్మీ నరసాపురం గ్రామ నివాసి వేముల శ్రీనివాసులు (45)గా గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ భీమా నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### కె రాజుపాలెం, సంగం, హైవే డాబాలకు కరెంటు నిలిపివేత

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 20)



శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 11కేవీ ఎక్స్ప్రెస్ ఫీడర్ క్రింద వుండే హైవే మీద వుండే డాబాలకు, కె రాజుపాలెం, సంగం (కె. రాజుపాలెం) గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎఈ పువ్వాడి శ్రీనివాసులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి విద్యుత్‌శాఖ వారికి సహకరించాలని ఆయన కోరారు.

## ఆరేవుల పెద్ద యేసయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన ఉడుముల శ్రీనివాసరెడ్డి





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 20)

పుల్లలచెరువు మండల కేంద్రానికి చెందిన ఎస్‌సి పాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరేవుల పెద్ద ఏసయ్య అనారోగ్య కారణంగా బుధవారం సాయంత్రం మరణించారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు ఆయన పార్థీవదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశం జిల్లా కార్యాచరణ, కార్యదర్శి దోమకాల వెంకటేశ్వర్లు, సొసైటీ ప్రెసిడెంట్ అలవాలా గాలిరెడ్డి, పుల్లలచెరువు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంగుంట్ల ప్రసాద్, సర్పంచ్ వీరారెడ్డి, సచివాలయ కన్వీనర్ నీలం దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి





(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 20)

కొండపి ప్రభుత్వ కాలేజీ 47వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలేజీ నందు అదనపు తరగతి గదులు క్రికెట్ స్టేడియం ,కాలేజీ ప్రహరీ, గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందిందని ఇంకా అభివృద్ధి చేస్తానని కాలేజీ విద్యార్థులు 100% గుర్తింపు సాధించి కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ఎం వెంకటేశ్వర్లు కాలేజీ సిబ్బంది మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి , బత్తుల నారాయణస్వామి, కృష్ణారెడ్డి ,కొండపి మండల నాయకులు పాల్గొన్నారు. 2024 జూనియర్ కాలేజీలో చిలకపాడు కి చెందిన తన్నీరు దివ్య విద్యార్థిని కాలేజీ ఫస్ట్ ర్యాంకు వచ్చిన సందర్భంగా పి. సుదీప్ ఇస్రాయెల్ విద్యార్థినికి 5000 రూపాయలు పారితోషకం మంత్రి చేతుల మీదగా అందించారు. మాధవి మెడికల్స్ కొండేపికి చెందిన వెంకట్రావు 2000 రూపాయలు విద్యార్థినికి అందించారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో వైసీపీ నేతలు



(షణ్ముగ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 20)
స్థానిక జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు తల్లి లక్ష్యమ్మ దశాదిన కర్మకు ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కొండపి ఇన్చార్జి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య లు లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దుద్దుగుంట మల్లికార్జున్‌రెడ్డి, మన్యం చిన్న వెంకటేశ్వర్లు, పిల్లి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్యాంసన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి సురేష్



(షణ్ముగ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 20)
మండలంలోని చౌటపాలెం ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త చుండి శ్యాంసన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటిదగ్గర చికిత్స పొందుతున్నాడు. దీంతో మాజీ మంత్రి వైఎస్సార్ సిపి పీఏసీ సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసు వెంకయ్య గురువారం చౌటపాలెం గ్రామానికి వెళ్లి శ్యాంసన్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, గ్రామ సర్పంచ్ అనుములు ప్రసాద్‌లు రూ.15వేలు నగదును వైద్య ఖర్చులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాట్రగడ్డ నరసింగరావు, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి మన్నెం చిన్న వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, వైఎస్ఆర్సిపి కొండపి నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ దారా మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో విశిష్ట గుర్తింపు కార్డు తప్పనిసరి

### వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి





(షణ్ముగ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 20)
వ్యవసాయ రంగంలో విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే ప్రతి రైతుకి ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలకు అర్హులుగా ఉంటారని వ్యవసాయ అధికారిని బి. తిరుమల జ్యోతి తెలియజేశారు. ఫిబ్రవరి24వ తేదీ రిలీజ్ చేయబోతున్న పీఎం కిసాన్ 19 ఇన్స్టాల్మెంట్ జమ అవ్వాలి అంటే అర్హులైన రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య కంపల్సరీ. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కార్డు ఆధార తరహాలో అందించనుంది. కావున రైతులు తమ పరిధిలోని రైతు సేవ కేంద్రాలు వద్దకు ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ ఫోన్ నెంబర్, పొలం పాస్ పుస్తకం తీసుకొని వెళ్లవలసినదిగా అన్ని గ్రామాల రైతులను కోరడం జరిగింది. విశిష్ట సంఖ్య నమోదు చేసుకున్న రైతులకు 9 రకాల ప్రభుత్వ పథకాలకు అర్హత లభిస్తుందన్నారు.

# ఆలపాటి గెలుపు కోసం యాగంటి అలుపెరగని పోరాటం

## ఆలపాటికి మద్దతుగా అన్ని వర్గాల వారిని ఓట్లు అభ్యర్థిస్తున్న యాగంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 20)
మాచర్ల సూర్య ప్రతినిధిః ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపుకు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. మాచర్ల నియోజకవర్గంలోని అన్ని రంగాల వారిని ఓట్లు అభ్యర్థిస్తూ తమ అమూల్యమైన ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేయాలని పట్టబద్దుల ఓటర్లను కోరుతున్నారు. ఇందులో భాగంగా గురువారం మాచర్ల పట్టణంలోని జర్నలిస్టులను, డాక్టర్లను,మెడికల్ షాపుల నిర్వాహకులను,కెసిపి ఉద్యోగులను కలిసి కరపత్రాల ద్వారా ఓట్లు అడుగుతున్నారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ మూర్తి కార్యాలయానికి చేరుకొని అక్కడ జర్నలిస్టులను తమ ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ లాంటి నాయకులను శాసనమండలికి పంపిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లు, ప్రైవేట్ రంగాల్లోని విద్యా వ్యవస్థ,వాటిలోని ఉద్యోగులు,మహిళలు, నిరుద్యోగులు, కార్మికులు,రైతులు,వ్యాపార వ్యవస్థల సంక్షేమమే లక్ష్యంగా పని చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. గత వైసీపీ పాలనలో యువత, ఉద్యోగులు, పెన్షనర్లు, వ్యాపారులు, రైతులు, మహిళలు, తీవ్రంగా నష్టపోయారని, కాలేజీలు, యూనివర్సిటీలు, ప్రైవేటు విద్యా సంస్థలు బాగా దెబ్బతిన్నాయని, ఏటా డీఎస్సీ జరుగుతుందన్న హామీపై జగన్ మాటతప్పి మడమతిప్పరన్నారు. అంతేగాక వైసీపీ పాలనలో రివర్స్ పిఆర్సి ఇచ్చారని, గ్రూప్-1 పరీక్షలు కూడా అవినీతిమయం చేశారన్నారు. కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారని అన్నారు. పట్టభద్రులలో 24 శాతం నిరుద్యోగం పెరిగి దేశంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. రైతు రుణమాఫీ, పసుపు, కుంకుమ వంటి పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఫీజు రియంబర్స్మెంట్ వంటి విద్యా పథకాలకు జగన్ ప్రభుత్వం ఆరువేల కోట్లు రూపాయల బకాయిలు పెట్టిందన్నారు. అవినీతితో రాష్ట్ర ఖజానాని దివాళ చేయించి ఉద్యోగులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు ఇవ్వలేదన్నారు. 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు కల్పించగల ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశారన్నారు. తిరిగి చంద్రబాబునాయుడు హయాంలో మరళా రాజధాని పనులు మొదలుపెట్టి శరవేగంగా పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో అధికారానికి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం తోడ్పాటుతో అగాధంలో ఉన్న రాష్ట్రాన్ని ఒడ్డుకి చేర్చిందన్నారు. తెలుగువారిని అగ్రస్థానంలో నిలపటమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ 2047ను ప్రభుత్వం ప్రకటించిందన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో రూ.850 కోట్లతో గుంతల పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టి,రూ 4500 కోట్లతో గ్రామాలలో సిసి రోడ్లను, మౌలిక వసతులను కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.పట్టభద్రుల ప్రగతి కోసం ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు ఒకటో నెంబర్ పై ఓటు వేసి ఆయనను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన విలేకరులకు కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తిక్కా కొండలు యాదవ్, వంగేపరపు కోటేశ్వరరావు, దుర్భాకుల ప్రసాదు,మాచర్ల ఏసోబు, ఎస్టీ సంఘ నాయకులు దేవరశెట్టి బ్రహ్మం, జర్నలిస్టులు మాగులూరి రాంబాబు, పఠాన్ జాన్ ఖాన్, పాగళ్ళ పూర్ణచంద్ర రావు, బొట్ల శ్రీనివాసరావు, ఎల్ సంతోష్, బుచ్చిబాబు, ముక్కంటి, చంద్రశేఖర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలి

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 20)
సోలార్ విద్యుత్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపిడిఓ బి రామాంజనేయులు తెలిపారు. కొండపి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు కొండపి ఎంపిపి కోటరాజు, వైస్ ఎంపీపీ వేముల ప్రసాద్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని పంచాయతీ పర్మిషన్ లేకుండా లేఔట్‌లో అక్రమ నిర్మాణాలు చేపడితే లేఅవుట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్‌కి భారీ రాయితీలు ఇస్తుందని, మండలంలో అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులకు వేసవికాలంలో మండలంలో ఎక్కడ తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎండిఓ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.





## అనుమతులు లేకుండా అక్రమ లేఔట్‌లు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 20)
కొండేపిలోని కేజీ కండ్రికలో వ్యవసాయ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న లే అవుట్లను పరిశీలించారు పంచాయతీ కార్యదర్శి అంకయ్య. 71/2 71/3 సర్వే నంబర్ లో భూమి కొన్ని రోజులుగా వివాదస్పదంగా మారింది. మా భూమి అంటే మా భూమి అంటూ రెండు వర్గాలు మధ్య వివాదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఒకరు వ్యవసాయ భూమి కొనుగోలు చేయగా మరికొందరు కన్వర్షన్ కాకుండా ఆక్రమంగా వేసిన వెంచర్లో ప్లాట్ల రూపంలో కొనుగోలు జరిగింది. వెంచర్లకు అనుమతి లేని భూమిలో నిర్మాణాలకు సిద్ధం అయ్యారు అక్రమార్కులు. పర్మిషన్ లేనందున, ఆ భూమి నిర్మాణాలను పంచాయతీ కార్యదర్శి ఆపేశారు. పంచాయతీ అనుమతి లేకుండా అక్రమ లేఔట్‌లు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ సెక్రటరీ బిళ్ళ అంకయ్య హెచ్చరించారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న జగన్

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 20)
జగన్మోహన్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నట్లు ఉందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం రెంటచింతల మండల పరిధిలోని సత్రశాలలో మండల పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం జగన్ రెండుసార్లు యాత్రలు చేశారని మొదటి యాత్ర జైలులో ఉన్న పిన్నెల్లిని పరామర్శించి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతాడని అన్నారు. అతడు ఏ కేసులో జైలుకు వెళ్ళాడో తెలుసా జగన్ అని ప్రశ్నించారు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఈవీఎంలను ధ్వంసం చేసిన వ్యక్తిని పరామర్శించాడని అన్నారు. వినుకొండలో రౌడీ షీటర్ చనిపోతే అక్కడికి వెళ్లి శవరాజకీయాలు చేయడంతో పాటు శాంతి భద్రతల గురించి వల్లే వేస్తాడని అన్నారు. తన హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి విద్యుత్ చార్జీల పేరుపై ఆందోళనలకు పిలుపునిస్తాడని జగన్ హయాంలో మిర్చి గిట్టుబాటు ధర 7000గా నిర్ధారిస్తూ జీవోలు ఇచ్చి ఇప్పుడు డబ్బా బ్యాచ్ తీసుకువెళ్లి మద్దతు ధర అంటూ మొసలి కన్నీరు కారుస్తూ ఉండటంతో అతని మానసిక స్థితిపై జాలి వేస్తుందని అన్నారు. దళితులను కిడ్నాప్ చేసిన కేసులో జైలుకు వెళ్లిన వ్యక్తిని పరామర్శించి అందాల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. తను చేసింది తప్పులెక్కడ బయటపడతాయని అసెంబ్లీకి రాకుండా తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తి పులివెందుల ఎమ్మెల్యే జగన్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి సమస్యలు మీద చర్చించాలని సవాల్ విసిరారు. వైసీపీ కార్యకర్తలు నాయకులు గూండా గిరి దౌర్జన్యాలు చేయాలని చూస్తే ప్రజలు గుడ్డలు విడదీసి కొడతారని అన్నారు. వైసీపీకి గడచిన ఎన్నికల్లోనే ప్రజలు గుడ్డలూడదీశారని అయినా వారికి బుద్ధి రాలేదని గుడ్డలూడదీస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వైసిపి 1.0 లోనే గోరంట్ల మాధవ్ గుడ్డలూడదీసి చూపించగా సంబరాలు రాంబాబు గంట, అరగంటలను చూసి ప్రజలు అసహ్యించుకున్నారని 2.0 ఓపిక ప్రజలకు లేదన్నారు.



# మర్రిపూడి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టులో చేర్చాలి

## తహసీల్దార్‌కు వినతి పత్రం



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఫిబ్రవరి 20)
మర్రిపూడి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టులో చేర్చి ప్రాజెక్టు ఈ బడ్జెట్లో 2000 కోట్లు తక్షణం కేటాయించాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కిస్తున్నాయని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో పూర్తి నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కరువు కాటకాలతో నిత్యం అల్లాడుతున్న ప్రజలు తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఎదుర్కొంటున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో పొదిలి మరిపూడి ప్రాంతాలకు సంబంధించి సాగునీరు సంగతి ఎలా ఉన్నా కనీసం తాగడానికి మంచినీరు లేక అల్లాడుతున్నారన్నారు. మరోవైపు ఫ్లోరిన్ భూతంతో ప్రజలు అనారోగ్యం బారిన పడి అర్ధాయుషుతో తనువు చాలిస్తున్నారన్నారు. జిల్లా కాంగ్రెస్ కిసాన్ మోర్చా అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతానికి సాగర్ కుడి కాలువ రెండవ దశ పొడిగిస్తామని పాలకులు మోసం చేశారన్నారు. రెండవ దశ అటకెక్కిగా సుమారు 30 సంవత్సరాల క్రితం ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్టులోను అన్యాయం జరుగుతుందన్నారు. మర్రిపూడి మండలాన్ని పూర్తిగా వెలుగొండ ప్రాజెక్టులో చేర్చాలని, వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం చేసే విధంగా ఆ ప్రాంత ప్రాజెక్టులను తక్షణం పూర్తిచేయాలని కోరారు. అనంతరం తహసిల్దార్ జ్వాల నరసింహం కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు ఐ మాదిరెడ్డి, కొండూరి చెంచిరెడ్డి, గొంటు నరసారెడ్డి, భున ముసలారెడ్డి, దేవరపల్లి వెంకటేశ్వర్లు, పూనూరు వీరనారాయణరెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులే ప్రతిభావంతులు : ఎమ్మెల్యే ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 20)

గ్రామీణ ప్రాంత విద్యార్థులే ప్రతిభావంతులు అని నిరూపించారని, వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకోవాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆకాంక్షించారు. గురువారం కనిగిరి, పీసీపల్లి లో కోరమండల్ ఫెర్టిలైజర్స్ సంస్థ ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌లను ఎమ్మెల్యే ఉగ్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఏడో తరగతిలోనే ఎమ్మెల్యే కావాలని అనుకున్నానని, ఆ లక్ష్యంతో పని చేసి కనిగిరి ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో పని చేస్తే అనుకున్నది సాధ్యమన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నానని అన్నారు. కనిగిరి ప్రాంతంలోని కస్తూరిభా పాఠశాలకు రూ.1.20 కోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయని, వచ్చే జూన్ నాటికి ఆ భవన నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. కోరమండల్ వైస్ ఛైర్మన్ గంటా వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ తరుపున 300 ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫ్లోరోసిస్ ఎక్కువగా కనిగిరి ప్రాంతానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రసాయణ వాడకాలను తగ్గించాలని ఆయన సూచించారు. తాము చదివేటపుడు ఇటువంటి వసతులు లేవని, కానీ ఇప్పుడు అన్ని మౌలిక వసతులు, మెటీరియల్ పిల్లలకు అందుతుందన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివితే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. కనిగిరి ఇంటిగ్రేటెడ్ హాస్టల్, పీసీపల్లి కస్తూరిభా పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్లను ప్రారంభించి చిన్నారులకు సురక్షిత మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోతు కొండారెడ్డి, టీడీపీ నాయకులు చిరంజీవి, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, తిరుపాలు, వీరపునేని పెద్దన్న, పులి ప్రతాప్‌రెడ్డి, జి సత్యంరెడ్డి, గుంటగాని జోసఫ్, గోగడ మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.






## పెట్రోల్ కల్తీ జరిగిందని వాహనదారులు ఆందోళన





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 20)

మండల కేంద్రమైన ఉలవపాడు దక్షిణ బైపాస్ ప్రక్కనగల శ్రీ రామచంద్ర పెట్రోల్ బంకులో గురువారం పెట్రోల్ కల్తీ జరిగిందని వాహనదారులు పెట్రోల్ బంక్ వద్ద ఆందోళనకు దిగారు. బుధవారం రాత్రి నుంచి పెట్రోల్ కొట్టిన వాహనాలు మొరాయించడంతో వాహన యజమానులు బైక్ మెకానిక్‌కు చూపించగా వాహనాలలో ఉన్న ఆయిల్ వలన అని నిర్ధారించడంతో వాహనదారులు ఆయిల్ నింపుకున్న బంకు యజమానులను నిలదీయడంతో అసలు బండారం బయటపడింది. అలా వాహనదారులు ఒకరి తర్వాత ఒకరు తమ వాహనాలతో బంకు వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. అనంతరం ఆయిల్ టెస్ట్ చేయమని వారు నిలదీయగా బంకు యజమానులు దాదాపు గంటసేపు టెస్టింగులు చేసి తప్పు జరిగిందని నిర్ధారించుకొని తడ బడుతున్నట్టు గమనించిన వాహనదారులు బైకుల్లో నుండి తీసిన పెట్రోలు. పెట్రోల్ కొట్టిన పాయింటు నుండి వేరొక బాటిల్‌లో పెట్రోల్ రెండిటిని టెస్ట్ చేయగా కల్తీ జరిగిందని తెలుస్తున్నగాని పెట్రోల్ బంక్ యజమానులు మాట దాటవేసే ప్రయత్నం చేయగా వాహనదారులు ఉలవపాడు ఎస్ ఐ కె.అంకమ్మకు తెలియజేయడంతో ఎస్ఐ పెట్రోల్ బంకు వద్దకు చేరుకొని జరిగిన విషయంపై వివరాలు అడిగి మరియు పెట్రోల్ టెస్టింగ్ చేయించగా , పెట్రోల్లో కల్తీ జరిగిందని నిర్ధారించుకున్న ఎస్సై పెట్రోలును టెస్టింగ్ చేసే కంపెనీ అధికారి నిర్ధారించేంత వరకు ఏ వాహనమునకు పెట్రోల్ కొట్టరాదని ఆయిల్ బంక్ యజమానికి తెలియజేశారు.

## పెద్ద ఏసయ్య మనల్ని విడిచి వెళ్లడం బాధాకరం

### నివాళులర్పించిన జిల్లా సెక్రెటరీ జానకి రఘు, ఉమా మహేశ్వరరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 20)

పుల్లలచెరువు మండల పుల్లల చెరువు గ్రామ పంచాయతీకి చెందిన ఎస్సి పాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరేవుల పెద్ద ఏసయ్య అనారోగ్య కారణంగా బుధవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుకున్న ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ కొర్లకుంట జానకి రఘు, నాయకులు ఉమా మహేశ్వరరెడ్డి, పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, పుల్లలచెరువు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంగుంట్ల ప్రసాద్, నాయకులు హనుమంతురావు, వెంకటేశ్వర్లు, అంజి, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రజెక్టుకు రూ.2,000 కోట్లు నిధులు కేటాయించాలి

### వచ్చే సీజన్ నాటికి నీరు విడుదల చేయాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెంట్యాల హనుమంతరావు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 20)

రాష్ట్ర బడ్జట్‌లో వెలుగొండ ప్రజెక్టుకు 2000కోట్లు నిధులు కేటాయించి వచ్చే సీజన్ నాటికి నీరు విడుదలచేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కార్మిక ప్రజాసంఘాల పిలుపు మేరకు పొదిలి తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది. ఈధర్నాలో హనుమంతరావు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ప్రకాశం పచ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంచ అయిన వెలుగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేయడంలో నాటి నుండి నేటి వరకు టిడిపి, వైసిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఫలితంగా నిత్యం కరువు, దుర్భిక్షంతో కునారిల్లుతున్న ప్రాంతంలో చేపట్టిన వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపనచేసి 29 సంవత్సరాలు గడిచినా నేటికి పూర్తికాలేదన్నారు. ప్రాజెక్టును ఓట్లు దండుకోవటానికి అవకాశంగా వాడుకొంటున్నారు తప్ప పూర్తిచేసి ప్రజలను ఆదుకోవడంపట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం చెపుతున్నట్లుగా 2 సంవత్సరాలలో ప్రాజెక్ట్ పనులు పూర్తికావాలంటే ఫిబ్రవరి 28న ప్రవేశపెట్టే రాష్ట్రబడ్జెట్ లో 2000కోట్లు కేటాయించి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. లేకుంటే మాయమాటలతో కాలం గడుపుతూ ప్రజలను మోసంచేసె ప్రభుత్వంగా బావించాల్సివస్తుందన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం. రమేష్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ 2 వ దశ పేరుతో పొదిలికి మరో సారి అన్యాయం జరగకుండా ఉండాలంటే మండలం మొత్తాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలన్నారు. లేకుంటే భవిష్యత్‌లో పొదిలి ఎడారిగా మారుతుందన్నారు. పొదిలి నగర పంచాయతీలో తాగు, వాడుక నీటి సమస్య పరిష్కారానికి పొదిలి పెద్ద చెరువును సాగర్ నీటితో నింపే పనులకు నిధులు విడుదలచేసి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. పొదిలిని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పూర్తిగా చేరుస్తామని, త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని ఎన్నికల ప్రస్తుత శాసన సభ్యులు ఇచ్చిన హామి నేరవేరేవిధంగా బడ్జెట్లో కేటాయింపులుచేసి నిధులు విడుదల చేయించాలన్నారు. లేకుంటే భవిష్యత్‌లో ప్రజానీకాన్ని కదిలించి ధీర్ఘకాల ఉధ్యమం చేపడతామన్నారు. అనంతరం పొదిలి తహశీల్దార్ కె క్రిష్ణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పొదిలి మండల నాయకులు యన్ వెంకటేశ్వరెడ్డి, కె పేరిరెడ్డి, బి శ్రీనివాసులు, కె శేషగిరి, టి నరసయ్య, సిఐటియు నాయకులు బి కోటేశ్వరావు, ఆర్ తిరపతయ్య, చెన్నకేశవులు, సుబ్బయ్య, ఫెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ బాదుల్లా, యస్ కె మదార్ వలిలు పాల్గొన్నారు.






## జగన్‌రెడ్డికి ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదని తెలీదా?

### జగన్‌కు ఏం భద్రత తగ్గిందని వైసీపీ నేతలు గవర్నర్‌ను కలిశారు

### కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్‌కు ఎలాంటి భద్రత తగ్గించలేదు

### రూ.7వేలు ఎమ్మార్పీ ఫిక్స్ చేసిన జగన్‌రెడ్డికి మిర్చి రైతులను కలిసే అర్హత ఉందా?

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 20)

జగన్‌కి ఏం భద్రత తగ్గిందని వైఎస్సార్సీపీ నేతలు గవర్నర్ను కలిశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్కు ఎలాంటి భద్రత తగ్గించలేదని తెలిపారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డికి ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదనే విషయం కూడా తెలియదా అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా వ్యవస్థల్ని నాశనం చేసి ఎప్పుడూ లేనంత అధ్వానంగా పరిపాలన చేశారని వైసీపీ పాలనను విమర్శించారు. చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లు కట్టిన రోజులు, ఎమ్మెల్యేని దాడికి పంపిన రోజులు గుర్తుకు రాలేదా అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నిలదీశారు. 7 వేల రూపాయల ఎంఎస్పీ ఫిక్స్ చేసిన జగన్కు మిర్చి రైతుల వద్దకు వెళ్లే అర్హత ఉందా అని మండిపడ్డారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి సంవత్సరమైనా జగన్ బుద్ధి మారలేదు అన్నారు. ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో 11 కూడా రావని అన్నారు. గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనుకోవటం మానుకోవాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు.

## యువత స్వశక్తితో మంచి అవకాశాలు సాధించవచ్చు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)

భీమ్ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ భవనంలో కెరీర్ గైడెన్స్‌పై యువతీ, యువకులకు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసమే గాక స్వశక్తితో మంచి మంచి అవకాశాలు సాధించవచ్చునని వక్తలు పిలుపునిచ్చారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కెరీర్ కౌన్సిలర్ బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో యువతీ యువకులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కష్టపడాలని అన్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే కష్టాన్ని ఇష్టంగా మలుచుకొని మన ముందు విజేతల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన తెలిపారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే కృషి పట్టుదల ముఖ్యమని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ, భీమ్ ప్రగతి ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, పంచాయతీరాజ్ ఏఈ ఎర్రమాల కోటేశ్వరరావు, బీమ్ ప్రగతి ఫౌండేషన్ కోఆర్డినేటర్ అంగలకుర్తి వెంకటేశ్వర్లు, భీమ్ సేవా సమితి కోఆర్డినేటర్ దాసరి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువతీ, యువకులు హాజరయ్యారు.

## కేవీ రమణారెడ్డిని కలిసిన మాదిరెడ్డిపాలెం నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 20)

వైఎసార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కేవీ రమణారెడ్డిని మాదిరెడ్డిపాలెం యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కామునూరి వెంకట్రావు, కామునూరి తిరుపతిరావులు కేవీ రమణారెడ్డి నేతృత్వంలో పార్టీ పటిష్టతకు తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ వై వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కంది పంట మద్దతు ధరతో కొనుగోలు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 20)

కంది పంటను కనీస మద్దతు ధర క్వింటాళ్లకు రూ.7550 లకు నాఫెడ్ తరుపున మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయునట్లు మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం తెలిపారు. మండలంలోని వి.అప్పాపురం రైతు సేవా కేంద్రంను ఏవో సందర్శించి, రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులు పాటించవలసిన నాణ్యతా ప్రమాణాలు తెలియజేస్తూ కోసిన కంది పంటను నూర్పిడి చేసి బాగా ఆరబెట్టి శుభ్రం చేసి, తేమశాతం 12% లోపు ఉండేటట్లు ఆరబెట్టుకొని తీసుకురావాలని రైతులకు సూచించారు. అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులందరికీ 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ నెం) ఇస్తున్నట్లు తెలిపారు. 2025-26 నుంచి పీఎం కిసాన్, అన్నదాత-సుఖీభవ, వడ్డీలేని పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ, సూక్ష్మ సేద్య పరికరాలు, ఇతర రాయితీ పథకాలు రైతు సోదరులు పొందాలంటే ఈ యూనిక్ ఐడి నెం ప్రామాణికంగా పరిగణించబడుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.అశోక్, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జి కోటేశ్వరరావు, ఐసీఆర్పీ రోషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంభం ప్రజలందరికీ పోలీస్ వారి హెచ్చరిక మార్కింగ్ దాటితే జరిమానా





**(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 20)**

కంభం పట్టణంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కంభం సిఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు, పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో గురువారం కంభం బస్టాండ్ సెంటర్ నుంచి బెస్తవారిపేట వైపు పంచాయితీ మార్జిన్ వరకు రోడ్డుకు రెండు వైపులా మార్కింగ్ ఇవ్వటమైనది. కంభం పట్టణంలోని అన్ని రోడ్లకు కూడా ఈ మార్కింగ్ ను పంచాయతీ వారి సహకారంతో ఇస్తామని ప్రజలకు వాహనాల రద్దీ వలన ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు జరగకూడదని ఈ మార్కింగ్ ఇవ్వడమైనదని కావున అందరూ పోలీస్ వారికి, పంచాయతీ వారికి సహకరించి ఎవ్వరు కూడా మార్కింగ్ లోపల మీ వాహనాలను పార్కింగ్ చేయరాదని అలా చేసిన ఎడల మీ వాహనాల పై జరిమానా విధించడం జరుగుతుందని, పెట్టి కేసులు బుక్ చేయబడతాయని పోలీసులు హెచ్చరించారు.

## ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై ధర్నాకు సమాయత్తం



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 20)**

ప్రకాశం జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగులో వున్న ఉపాధ్యాయుల సామూహిక, వ్యక్తిగత సమస్యల పరిష్కారాలకై ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన శనివారం ఒంగోలు డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.మల్లికార్జున రావు,రాష్ట్ర కౌన్సిలర్స్ ఎస్ నారాయణరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సిహెచ్ భాస్కర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా, ఇంతవరకూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొహిబిషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు, 2008 తెలుగు పండిట్ల అప్రూవ్డ్ సీనియార్టీ లిస్టు 1996, 1998, 2002, 2014 ఎస్జిటీల సీనియార్టీ లిస్టు ఇవ్వాలని, కొందరు ఉపాధ్యాయుల వ్యక్తిగత సమస్యలు సైతం పరిష్కరించాలని కోరుతూ ధర్నాకు సమాయత్తమవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 22న నిర్వహించే ధర్నా కార్యక్రమంలో కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల ఏపిటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలంటూ పిలుపునిచ్చారు.

## సత్రశాల దేవస్థానంలో ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక పూజలు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 20)**

రెంటచింతల మండల పరిధిలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి శోభారాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మల్లికార్జున స్వామివార్లకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు చిట్టేల మల్లికార్జున శర్మ ఎమ్మెల్యే దంపతులను ఆలయం మర్యాదలతో సత్కరించి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

# నల్లపురెడ్డి ప్రభావతికి నివాళులర్పించిన ఎంపీ వేమిరెడ్డి దంపతులు







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 20)**

ఉలవపాడు మండల పరిధిలోని కరేడు గ్రామానికి చెందిన నల్లపురెడ్డి శ్యామ్ గోపాల్‌రెడ్డి వాళ్ల అమ్మ నల్లపురెడ్డి ప్రభావతి పెద్దకర్మ సందర్భంగా గురువారం నెల్లూరు పార్లమెంటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి నల్లపురెడ్డి ప్రభావతి చిత్రపటానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అలగాయపాలెం రెడ్డిపాలెం టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి, కోమట్ల శీను, పెల్లేటి వెంకట్రామిరెడ్డి, గుమ్మడి శీను, చిట్టా బంగారురెడ్డి ,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవోను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్యులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 20)**

వదిలే శివాలయం ఈఓ నర్రా నారాయణరెడ్డిని పలువురు ఆర్యవైశ్య నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పృదులగిరి లక్ష్మీ నరసింహ స్వామి కొండపై గల ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు అలవల అశోక్, ట్రెజరర్ సోమిశెట్టి చిరంజీవి , ఆర్యవైశ్య ప్రముఖులు సింగంశెట్టి లక్ష్మీనారాయణ , సామి రాజా , కల్వ శ్రీను , పైడిమర్రి సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో జరిగే శివరాత్రి వేడుకలకు వ్యాఖ్యాతగా పొన్నూరు శ్రీనివాసులుకు ఆహ్వానం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానంలో ఈనెల 26వ తేదీ జరిగే మహాశివరాత్రి వేడుకలకు తనకు వ్యాఖ్యాతగా అవకాశం లభించినట్లు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో స్వామి వారికి జరిగే పాగాలంకరణ మహోత్సవానికి తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా శివరాత్రి నాడు జరిగే పాగాలంకరణకు తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నానని అన్నారు. మూడవసారి కూడా తనకు వ్యాఖ్యాతగా అవకాశం కల్పించిన శ్రీశైల దేవస్థానం వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. శైవ క్షేత్రాలలో ఎక్కడా లేని పాగాలంకరణ మహోత్సవం శ్రీశైల దేవస్థానంలో ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. జన్మలో ఒక్కసారైనా శ్రీశైల దేవస్థానంలో జరిగే పాగాలంకరణ మహోత్సవాన్ని ప్రతి ఒక్క భక్తుడు వీక్షించి తరించాలని కోరారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడిగా అటు సాహిత్య రంగంలో విశేషమైన కృషి చేస్తూ ఆధ్యాత్మిక రంగంలో ప్రకాశం జిల్లాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చి ఈ మధ్యకాలంలోనే తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో జరిగిన రథసప్తమి వేడుకలలో తిరుపతిలోని గోవిందరాజస్వామి దేవస్థానం ఐదు వాహన సేవలకు వ్యాఖ్యాతగా వ్యవహరించి, ప్రస్తుతం శ్రీశైల దేవస్థానంలో జరిగే శివరాత్రి వేడుకలలో మూడవసారి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులును ప్రకాశం జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, ప్రముఖ కవులు పాలూరి శివప్రసాద్, కె.ఎస్.వి. ప్రసాద్, షేక్ మహబూబ్ జాన్, గాయకులు ఐ.మురళీకృష్ణ, కల్లగుంట కృష్ణయ్య, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు నెమ్మాని సీతారామమూర్తి, చిలకపాటి రంగారావు, తదితరులు అభినందనలు తెలిపారు.

## జిల్లాలో బర్డ్ ఫ్లూ లేదు చికెన్ మేము తింటున్నాము.. మీరు తినండి

### జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె బేబీ రాణి







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 20)**

ప్రకాశం జిల్లాలో బర్డ్ ఫ్లూ లేదు, చికెన్ మేము తింటున్నాము... మీరు తినండి అంటూ జిల్లా పశు సమర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కే బేబీ రాణి తెలిపారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు, ప్రకాశం జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు గురువారం పొదిలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో పశు వైద్యశాల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్క కోళ్ల ఫామ్‌లో ఉన్నా కోళ్ళకి యజమానులు వాక్సిన్ వేయించడం వలన మనకు ఎటువంటి ముప్పు లేదన్నారు. అంతేగాక పక్క జిల్లాల నుంచి కోళ్ళ దాణా కానీ,కోళ్ళ గ్రుడ్లు కానీ, కోళ్లను కానీ దిగుమతి చేయకూడదు అని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు, సిబ్బంది ప్రతి ఒక్క కోళ్ళ యజమానులకు అదేశాలు ఇవ్వడం వలన ఎటువంటి దిగుమతులు జరగలేదు. జిల్లాలోని ప్రజలందరూ కోళ్లను కానీ కోడి గ్రుడ్లను కానీ బాగా ఉడికించుకొని ఎటువంటి అపోహలకు పోకుండా నిర్భయంగా తినవచ్చన్నారు. ఈ సమావేశంలో పొదిలి ప్రాంతీయ పశువైద్యులు డాక్టర్ వేణు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉబ్బా అశోక్ బాబుకు పలువురి సన్మానం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)**

ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ నూతన అధ్యక్షులుగా ఉబ్బా అశోక్ బాబు ఎన్నికైన శుభ సందర్భంగా విశ్వ వికాస భారతి సేవా సంస్థ తరపున వారికి దుశ్శాలువాతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ వికాస భారతి సేవా సంస్థ వ్యవస్థాపకులు బ్రహ్మ శ్రీ పోతులూరి శివబ్రహ్మా చార్యులు, రిపోర్టర్ శరత్ బాబు, వీడియో గ్రాఫర్స్ మారుతి, నాగేంద్ర, తదితరులు పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



# సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చర్యలు

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)**

వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) ,ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అసభ్యకరమైన, అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని హేయమైన, జుగుప్సాకరమైన పదజాలంతో ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్, ట్రోలింగ్ చేసినా, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, ఇతరులను శరీర భాగాల గురించి అసభ్య పదజాలంతో సంబోధించి కించపరచటం (బాడీ షేమింగ్), కించపరిచే వ్యాఖ్యలు చేస్తే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానులు దెబ్బతినేలాగానీ కుల, మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు, అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన, హేయమైన, విద్వేషకర పోస్టులు చేసే వారిపై, నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా షేర్ చేసే వారిపై, అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరించటం వంటివి కూడా చట్టరీత్య నేరమని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు సైబర్ సెల్‌లోని సోషల్ మీడియా టిమ్ ద్వారా నిరంతరం గమనిస్తూ ఉంటారని, కావున సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని జిల్లా ఎస్పీ సూచించారు.



# వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2,000 కోట్ల కేటాయించాలి

### మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 20)**



2025-26వ సంవత్సరాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు కేటాయించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తాసిల్దార్ షేక్ ఖలీల్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాకు హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడారు. వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం తీవ్రంగా వెనుకబాటుకు గురైన విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసిన వెలుగొండ ప్రాజెక్టు విషయంలో తగిన శ్రద్ధ వహించడం లేదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మా హయాంలోనే ప్రాజెక్టును పూర్తి చేస్తామంటూ వాగ్దానాలు చేస్తున్నారు తప్ప, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ప్రాజెక్టు పూర్తి కావడం లేదు అన్నారు ప్రజల పరిస్థితులు బాగుపడటం లేదని రైతుల అప్పుల పాలు కావడం ఆగటం లేదని,రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని కరువు చాయలు నిరంతరం పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు మొదటి టన్నెల్ పూర్తయిందని నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ పరిహారం చెల్లించినట్లయితే వెంటనే ప్రాజెక్టులోకి నీరు చేరే అవకాశం ఉందని అన్నారు. కావున వెంటనే ఈ బడ్జెట్లో 2000 కోట్ల రూపాయల కేటాయించి నిర్వాసితుల కారణాలు ప్యాకేజీ చెల్లించి స్వల్పమైన నిర్మాణ పెండింగ్ పనులను పూర్తి చేసి ఈ సంవత్సరం వరద సీజన్ నాటికి పూర్తి అయిన మొదటి సొరంగం ద్వారా ప్రాజెక్టులోకి నీరు విడుదల చేయాలని ఈ సందర్భంగా సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్దారవీడు రైతు సంఘం మండల కార్యదర్శి వెన్న కాశిరెడ్డి, నిర్వాసితుల సంఘం నాయకులు గోరంట్ల అశోక్ రెడ్డి, రామవత్ ఠాగూర్ నాయక్, గుడ్డెపు సుమంత్, దుగ్గిరామయ్య, రైతులు అల్లు వీరారెడ్డి, గొట్టం సుబ్బారెడ్డి, మూడమంచు సుబ్బయ్య, కోలగట్ల శంకర్‌రెడ్డి, పొందుగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కోలగట్ల సుబ్బారెడ్డి, తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డు కలిగిన కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలి

## లీడ్ బ్యాంకు మేనేజర్‌కు వినతి పత్రం అందజేసిన ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)

జిల్లాలోని కౌలు రైతులకు ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కు చట్టం 2019 ప్రకారం గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కౌలు రైతుకు ఎటువంటి హామీలు లేకుండా బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్డే హనుమా రెడ్డి, కే వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఒంగోలులో లీడ్ బ్యాంకు మేనేజర్ ను కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి, వీరారెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారన్నారు. ఆహార పంటలు, వాణిజ్య పంటలు, కూరగాయల తదితర పంటలను పండిస్తున్నది కౌలు రైతులే అన్నారు. గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కౌలు రైతుకు ఎటువంటి హామీలు లేకుండా బ్యాంకులు పంట రుణాలు ఇచ్చే అవకాశం ఉన్నా, భూ యజమాని శిరిడి సంతకం పెట్టాలని, భూ యజమాని పంట రుణం తీసుకోకుండా ఉండాలని, భూ యజమానులతో ఫోను చేయించమని, ప్రత్యేకంగా హామీ ఇవ్వాలని, ఈపాటికి భూ యజమానికి ఎటువంటి అప్పులు ఉండకూడదని వంటి అనేక ఆంక్షలు పెడుతూ కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వకుండా బ్యాంకులు. గుర్తింపు కార్డు లేని వారికి కౌలుమిత్ర గ్రూపులు ఏర్పాటుచేసి స్కిల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వడ్డీ లేని పంట రుణాలు మంజూరు చేయాలని ముత్తుకున్నా బ్యాంకులో పెద్ద చెవులు పెడుతున్నాయన్నారు. నా పాటు కూడా జి ఎల్ జి గ్రూపుల ద్వారా వ్యవసాయ పంట రుణాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయన్నారు. ఇవి ఏమీ పట్టనట్లు బ్యాంకులు వ్యవహరిస్తున్నాయన్నారు. పైగా కౌలు రైతులకు పెద్ద కీర్తన పంటల రుణాలు ఇచ్చామని, ఇటీవల రాష్ట్ర సచివాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ సమావేశంలో పేర్కొనటం విద్యురంగా ఉందన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం ఇటువంటి షూరిటీ లేకుండా రూ. 1.60 లక్షల వరకు పంట రుణాలు ఇవ్వవచ్చని చెబుతున్నాయి అన్నారు. అయితే ఎక్కడ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల కాలంలో రూ. 1.60 లక్షల నుండి 2 లక్షల వరకు రుణ పరిమితి పెంచారు అన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నాలుగు శాతం వడ్డీతో గతంలో ఉన్న రూ. మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పంట రుణాలు పొందవచ్చని రుణ పరిమితి కూడా పెంచారు అన్నారు. వివిధ సందర్భాలలో అన్ని బ్యాంకుల వాడితో జిల్లాలో సమావేశాలు నిర్వహిస్తున్న, సమీక్షలు చేస్తున్న లీడ్ బ్యాంకు మేనేజర్ రుణాలు ఇవ్వని బ్యాంకులపై వచ్చేది తేవాలని, రవి సీజన్లో పంట రుణాలు అవసరమై ముందుకొచ్చిన వారికి రుణాలు జారీ చేయాలని, 2025 -26 లో కౌలు రైతులకు పంట రుణాలు ఇప్పించటానికి సాగు చేస్తున్న భూమి యొక్క దామాషాను బట్టి పంట రుణాలు ఇచ్చే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, పావులూరి అంజయ్య, లెనిన్ పాల్గొన్నారు.



# వెలుగొండ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

## కంభం మండల తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన రైతు సంఘం నాయకులు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 20)



ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ప్రకాశం జిల్లా కమిటీ పిలుపు మేరకు పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2025 సంవత్సరం బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించవలసిందిగా కోరుతూ కంభం మండల తహసిల్దార్ కి వినతి పత్రం పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు ఎస్ కె అన్వర్, రైతు సంఘం నాయకులు అంగం నాగేశ్వరరావు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు చిక్కుడు రోశయ్య, కంభం మండలం రైతు సంఘ నాయకులు పాపారాయుడు, ఎద్దుల రమణ, జాకీర్, నాగేశ్వరరావు మాట్లాడుతూ మొదటి సొరంగంలో రోడ్డుగా ఏర్పాటుచేసిన మట్టిని తొలగించడం, ఫీడర్ కాలువ మరమ్మత్తులు నిర్వహించడం, నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ చెల్లించడం, మొదలగు స్వల్పమైన నిర్మాణ పనులు పెండింగులో వున్నాయి. సదరు పెండింగులో వున్న నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు తక్షణమే 2 వేల కోట్ల రూపాయలు అవసరం వుందని నిపుణులు సూచిస్తున్నారు. 2025-2026 సంవత్సరంనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో ప్రాజెక్టు కోసం 2 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని వెనకబడిన పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజల చిరకాల వాంఛ, ప్రజల ఆషాజ్యోతి అయిన శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది? మా బ్రతుకులు ఎప్పుడు బాగుపడతాయి? అని కళ్ళలో ఒత్తులు ఏర్పాటు చేసుకుని అన్ని తరగతుల ప్రజలు ఎదురుచూస్తున్నారు. మా హయాంలోనే ప్రాజెక్టు పూర్తి చేస్తాం అంటూ ఎన్నికల సందర్భాల్లో హామీలు ఇస్తున్నారు, ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప ప్రాజెక్టు పూర్తి కావడం లేదు. మొదటి సొరంగం పూర్తి అయింది. ఫీడర్ కాలువ 2018 సంవత్సరంలోనే పూర్తయ్యింది, నిర్వాసితులకు ఆర్,ఆర్ ప్యాకేజీ చెల్లించినట్లయితే నీరు విడుదలకు అవకాశం వుంది. వరద సీజన్లో కొన్ని వందల టియంసిల నీరు వృధాగా సముద్రం పాలవుతున్నది. మరోవైపు వర్షాభావం వల్ల పంటలు ఎండి రైతులు అప్పుల పాలుకావడం, ప్రజలు నిరంతరం వలసలలో వుండటం పశ్చిమ ప్రకాశం ప్రజల సహజ జీవన విధానంగా వున్న పరిస్థితి అందరికీ తెలిసిన విషయమే. ఈ ప్రాజెక్టును పూర్తిచేసి నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పెట్లూరులో వైద్య సిబ్బంది సర్వే







(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 20)

కొండపి మండలం పెట్లూరు గ్రామంలో వాతావరణం మార్పుల్లో కారణంగా ఇటీవల జ్వరాలు కేసులు నమోదు కావడంతో పెట్లూరు గ్రామంలో ప్రతి ఇంటిని డాక్టర్ అనూష, వైద్య సిబ్బంది, సర్వే చేస్తున్నారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ పెట్లూరు గ్రామ ప్రజలకు పలు సూచన జారీ చేశారు . ఇంటి ఆవరణలో ములుగు నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జలుబు, అలసట, జ్వరం ఏదైనా వస్తే వెంటనే వైద్యశాలకు వచ్చి చూపించుకోవాలని లేదా దగ్గరలో ఉన్న ఆశా వర్కర్లకు తెలియజేయాలని డాక్టర్ అనూష అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీనరసింహం, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# గోకులం షెడ్ల నిర్మాణ పనులు పరిశీలన

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 20)

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మంజూరై పెద్దారవీడు మండలంలోని బి.చెర్లోపల్లి లో లబ్ధిదారులు నిర్మిస్తున్న పశువుల షెడ్ల పనులను గురువారం డిఎల్‌పిఓ భాగ్యరేఖ ఆకస్మికంగా పరిశీలించారు. పాడి పశువుల పెంపకానికి అనువుగా గోకులం షెడ్ల నిర్మాణాని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా చేపట్టిందన్నారు. షెడ్ల నిర్మాణానికి రాయితీ ఇస్తూ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ సుందరం , సర్పంచి ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# తొలి ప్రాధాన్య ఓట్లన్నీ ఆలపాటికే పడేలా కృషి చేయాలి

## చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా చీఫ్ విప్ జీవీ ప్రచారం

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 20)

ఉమ్మడి కృష్ణా -గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో తొలి ప్రాధాన్య ఓట్లన్నీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కే పడేలా కృషి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అందరికీ విజ్ఞప్తి చేశారు. పట్టభద్రులు ఓటువేసే సమయంలో పీడీఎఫ్ అభ్యర్థిగా నిలిచిన లక్ష్మణరావు వెనక ఉన్నది ఎవరో గ్రహించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. వైసీపీ ముసుగు రాజకీయాల్ని ఛేధించాల్సిన సమయం వచ్చిందని, ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారానే అది నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు కృష్ణా - గుంటూరు పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించాలి కోరుతూ గురువారం చీఫ్ విప్ జీవీ విస్తృత ప్రచారం చేశారు. వినుకొండ పట్టణంతో పాటు నూజెండ్ల, బొల్లాపల్లి, ఈపూరు మండల కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలిసి ఆలపాటికి ఓటు వేయాలని అభ్యర్థించారు. పట్టభద్రులు, ఉద్యోగులను ఆత్మీయంగా పలకరించి కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయమ మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా కూటమి వైపు సానుకూలంగా ఉండడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో లగడపాటి వెంకట్రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, గంగినేని అంజయ్య, భూపతి రావు, గంగినేని రాఘవ, ముంద్రు సుబ్బారావు, బచ్చు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్మీడియట్ పరీక్షలను ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 20)

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఎస్పీలను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, పి 4 సర్వే, ఎం.ఎస్.ఎం.ఇ సర్వే, వాట్సాప్ గవర్నెన్స్ తదితర కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్.పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి 1వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మార్చి 18 తేదీ ఉగాది నాటికి పి4 కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ఐవిఆర్ఎస్ ద్వారా, క్యూఆర్ కోడ్‌ల ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్‌లో అమలు జరుగుతున్న కార్యక్రమాలు దీపం గ్యాస్ పథకం , ప్రభుత్వ హాస్పిటల్లో అమలు జరుగుతున్న కార్యక్రమాలను ఐవిఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలను ప్రజలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు సూచించారు. రాష్ట్రంలో సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వేను మార్చి 25 నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బాపట్ల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి పి ఎర్రయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో ఉదయ తేజకు ప్రథమ బహుమతి

## శర్మ కళాశాలకు గర్వకారణం




ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)

భారత రాజ్యాంగం - ప్రాథమిక హక్కులు అనే అంశంపై ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల ఆధ్వర్యంలో ఇటీవల డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో ఒంగోలు సీ ఎస్ ఆర్ శర్మ కళాశాల బి. ఏ మొదటి సంవత్సరం విద్యార్థి ఎస్ ఉదయ తేజ ప్రథమ బహుమతిని సాధించడం పట్ల శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం శర్మ కళాశాలలో ఏర్పాటైన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు ఉదయ తేజను అభినందించారు. వ్యాసరచన పోటీలో శర్మ కళాశాల విద్యార్థి ప్రథమ బహుమతి సాధించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు, ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి విజేత ఎస్ ఉదయ తేజ ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ సతీమణి నాగసత్యలత..ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల యాజమాన్య ప్రతినిధుల చేతుల మీదుగా 10 వేల 116 రూపాయల నగదు బహుమతిని, ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతిని సాధించిన ఉదయ తేజకు శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావుతో పాటు కళాశాల పాలకవర్గ ప్రతినిధులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, సహచర విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# పాలసీ ప్రీమియంపై జీఎస్టీ తగ్గించాలి

## ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఒంగోలు ఎల్ఐసి ప్రధాన కార్యాలయం వద్ద ఎల్ఐసి ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు వైస్ ప్రెసిడెంట్ చైతన్య మాట్లాడుతూ పరిపారం పెరుగుతున్నందున కాస్ట్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగుల రిక్రూట్మెంట్ చేయాలని , పాలసీ ప్రీమియంపై జిఎస్టి తగ్గించాలని పాలసీల బోనస్ రేట్లు పెంచాలని తదితర డిమాండ్లతో వారు నిరసన చేపట్టారు. సీనియర్ మెంబర్ ఎస్వీఎస్ మల్లికార్జునరావు, జాయింట్ సెక్రెటరీ ఫణి రాజేంద్ర కుమార్, డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ పారా శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ కేశవరావు, చిన్నా దేవి, కృష్ణప్రియ, రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఘనంగా ఇంటూరి సౌజన్య పుట్టినరోజు వేడుకలు

## మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం

## స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 20)**

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య జన్మదిన సందర్భంగా మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి సౌజన్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇంటూరి సౌజన్య పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో నెల్లూరు జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గుర్రం మాల్యాద్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ముందుగా విద్యార్థుల సమక్షంలో సౌజన్య గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, నాయకులు ముచ్చు శీను, భవనాసి వెంకటేశ్వర్లు, మహిళా నాయకులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, ద్రాక్షాయని, అశ్విని, ఏస్తేరమ్మ, మయూరి, రత్తమ్మ, శిరీష, శ్రీలత, పార్వతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.









# భక్తులకు సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి


**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 20)**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులకు సూచించారు. గురువారం సత్రశాలలోని దేవాలయ ప్రాంగణంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యూలైన్లను పరిశీలించారు. కృష్ణానది స్నానాల వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. తిరుణాల సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పోలీసు బందోబస్తు పటిష్ట పరచాలన్నారు. భక్తులకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామివార్లను దర్శించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చంటి పిల్లలతో వచ్చే వారికి ఈ లైన్ లో ఉన్నవారికి మంచినీరు మజ్జిగ అందించాలని సూచించారు. వివాదాలకు తావివ్వకుండా ప్రశాంతంగా తిరుణాల మహోత్సవం, లింగోద్భవ కార్యక్రమం కళ్యాణ మహోత్సవం జరిగేలా ప్రతి ఒక్కరు పరస్పరం సహకరించుకొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.



# రమావత్ హైమా నాయక్ కుటుంబానికి చీఫ్ విప్ జీవీ పరామర్శ

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 20)**



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి మృతి చెందిన రైతు రమావత్ హైమా నాయక్(45) కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురువారం పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని, అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం హనుమాపురం గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో రమావత్ హైమా నాయక్ ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనతో దిక్కు తోచనిస్థితిలో పడిన రైతు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. చీఫ్ విప్ జీవీ. వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో హైమా నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు. అవకాశం ఉన్న మేరకు అన్ని మార్గాల్లో వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తామని తెలిపారు.



# ఎమ్మెల్యే సతీమణి ఇంటూరి సౌజన్య

## జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన టిడిపి నాయకులు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 20)**

కందుకూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్‌లో గురువారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య జన్మదిన సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈరోజు అన్నా క్యాంటీన్‌లో నెల్లూరు జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటీ బోర్డ్ మెంబర్ గుర్రం మాల్యాద్రి , తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి సురేష్ ఆధ్వర్యంలో పేదలకు భోజనం సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, ముచ్చు శ్రీనివాసరావు, కొత్తూరి వెంకట సుధాకర్, ఉన్నం కొండలరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# కూరగాయల మార్కెట్‌లో పర్యటించిన కమిషనర్ వెంకటేశ్వరరావు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)**

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు ఊరచెరువు నందు గల కొత్త కూరగాయల మార్కెట్లో పర్యటించారు. ఈ సందర్భంగా మొదటగా అక్కడ గల అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడ ప్రజలకు అందచేస్తున్న టిఫిన్ యొక్క నాణ్యతను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్త కూరగాయల మార్కెట్‌లో నగర పాలక సంస్థ రెవిన్యూ ,పట్టణ ప్రామాణిక విభాగపు అధికారులతో తిరిగి, మార్కెట్‌లో షాప్‌లు కలిగి ఎవరికి ఐతే వ్యాపారం జరిగేందుకు ఇబ్బంది ఉన్నవారికి వారికి కూడా వ్యాపారం జరిగే విధముగా అక్కడ ఉన్న ఖాళీ ప్రదేశాలలో ఏర్పాట్లు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలి అని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలానే వ్యాపారస్తులు అందరూ కూడా నగరపాలక సంస్థ కి చెల్లించవలసిన బకాయిలు మొత్తం చెల్లించాల్సిందిగా వారిని కోరారు. మార్కెట్ దగ్గర జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్ కు మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులకు తగు సూచనలు చేశారు. అలానే అక్కడ జరుగుతున్న రోడ్ డివైడర్ పనులను పరిశీలించి వాటిని తొందరగా పూర్తి చేసే విధముగా చర్యలు తీసుకోవాలి అని సూచించారు. ఆపైన 37వ డివిజన్ నందు గల ఎన్టీఆర్ పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను నగరపాలక సంస్థ ఎంఈ,డీఈ,ఏఈ డివిజన్ కార్పొరేటర్ ,ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకొంటున్నాం అని తెలిపారు. అలానే పార్క్‌లో గల చిన్న పిల్లలు ఆట వస్తువులు విరిగిపోయి ఉన్నాయని, వాటిని కూడా మరమత్తులు చేపట్టడం, అలా కానీ ఎడల వాటిని కొత్తగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్క్‌లో గల వాకింగ్ ట్రాక్‌ని తొందరగా బాగు చేపిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావుతో పాటు, రెవిన్యూ ఆఫీసర్ భాస్కర్, రివ్యూ ఇన్స్పెక్టర్లు, 37వ డివిజన్ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, డీఈ, ఏఈలు, సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంకా కొందరు అధికారులు వైసిపి ముసుగులోనే పనిచేస్తున్నారు

## మాజీ ఎంపీపీ దాసరి వెంకటేశ్వర్లు



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఫిబ్రవరి 20)**

మర్రిపూడి మండలంలో ప్రధాన శాఖల్లో పని చేస్తున్న కొందరు అధికారులు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముసుగులోనే పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సమక్షంలో భావాద్వేగపూరితంగా మాజీ మండల పరిషత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు ప్రసంగించారు. తన తండ్రిపేరు మీద ఉన్న 40 సెంట్లు భూమిని తన పేరుతో ఎక్కించుకునేందుకు ఆరు నెలల నుంచి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని దాసరి వెంకటేశ్వర్లు ఆవేదన వెలబుచ్చారు.

కుటుంబ సభ్యుల నడుమ

# టీడీపీ రాష్ట్రకార్యదర్శి గునుపూడి భాస్కర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 20)**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాధవిల వివాహ వార్షికోత్సవ వేడుకలు సాదాసీదాగా విజయవాడలోని తన షడ్డకుడైన శ్రీనివాస్ నివాసంలో గరువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.



ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పొదిలి మండలం, పట్టణం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గునుపూడి భాస్కర్ దంపతులకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.


# పోలీస్‌స్టేషన్‌కు వాటర్ డిస్పెన్సర్స్ వితరణ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 20)**



వేసవి కాలం సమీపిస్తుండడంతో పట్టణంలోని పోలీస్ స్టేషన్‌కు షేక్ అబ్దుల్ హమీద్ ఎలక్ట్రానిక్స్ షాపు యజమాని షేక్ అబ్దుల్ హమీద్ వాటర్ డిస్పెన్సర్ ను గురువారం ఎస్ఐ వి వేమనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా పొదిలి పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులకు, పోలీసు సిబ్బందికి మంచినీటి సౌకర్యం అందించేందుకు ఈ కూలింగ్ వాటర్ డిస్పెన్సర్‌ను అందజేసినట్లు తెలిపారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 20)**

యర్రగొండపాలెం పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్‌లో పెద్ద వలి (బిల్డర్) కూతురు నిశ్చితార్థ వేడుక అంగరంగా వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు మండల ఎంపీడీవో శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య యర్రగొండపాలెం ఎస్ఐ పి చౌడయ్య, కూటమి నాయకులు, నియోజవర్గ రైతు సంఘం అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, పోక వెంకటసుబ్బయ్య, కందుల నారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.